# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

సోమవారం 27 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 27, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు : 12
PAGES




## ఏటూరునాగారంలో నేడు కేటీఆర్ రోడ్డు షో

- బస్టాండ్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్
- భారీ జన సమీకరణకు ఏర్పాట్లు
- కుమ్రంభీం స్టేడియంలో హెలిప్యాడ్ ఏర్పాటు
- బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

3



భూపాలపల్లి మండలం గొర్లవీడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, చిత్రంలో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి

## తెలంగాణ సైనికుడు కేసీఆర్

- ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం
- అభివృద్ధిని చూడలేని కాంగ్రెస్
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- తెలంగాణ ఉద్యమంలో ఈ నాయకులెక్కడున్నరు
- రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి

12

‘రైతుభరోసా’ కింద ఎకరాకు రూ. 15వేలు ఇస్తం.. వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు ఇస్తం..’ ఇది కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉన్న ఒక హామీ.. ఇలా ప్రకటించి నెల తిరక్కముందే ఆ పార్టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అంతా తూచ్ అని తేల్చేశాడు. తాముచెప్పిందంతా బూటకమేనని చెప్పకనే చెప్పాడు. భూ యజమాని లేదా కౌలురైతులో ఎవరో ఒకరికి మాత్రమే సాయమందిస్తామని చెప్పి కాంగ్రెస్ మాయమాటలకు అద్దంపట్టాడు. ఎన్నికలు కూడా కాకముందే మాటమార్చిన రేవంత్ తీరుపై అన్నదాతలు దుమ్మెత్తిపోస్తున్నారు. ‘ఇలా పూటకోమాట మాట్లాడే కాంగ్రెస్ నేతలను ఎట్లా నమ్ముతరు.? ఎవరు నమ్ముతరు? అని ప్రశ్నిస్తున్నారు.. ‘రాజకీయానికి నీకు రైతులే దొరికిండ్రా’ అని రేవంత్‌ను నిలదీస్తున్నారు. కాంగ్రెస్ నేతల మాటలను నమ్మితే నిండా మునుగుడేనని చెబుతున్నారు.

-ములుగు/ జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)

2

# ఎవరో ఒకరికేనట!

భూ యజమాని లేదంటే కౌలు రైతుకు రైతుబంధు ఇస్తారట



- ఎన్నికలకు ముందే మాట మార్చిన రేవంత్‌రెడ్డి
- ఒకరికి ఇస్తే ఇంకొకరికి మొండి ‘చెయ్యి’
- ఇదీ బూటకపు కాంగ్రెస్ తీరు
- ఆ పార్టీ హామీలన్నింటిపైనా సందేహం!
- రేవంత్‌ది నోరా.. మోరా అంటూ తిట్టిపోస్తున్న రైతులు









రావద్దు మళ్లీ చీకటి రోజులు

# కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు

- నాడెవలన్న సచ్చిపోతే స్నానాలకు కూడా కరెంటుండకపోవు..
- మూడు గంటలకు మూడు గుంటలు కూడా పారయ్
- 24గంటల కరెంటుతోనే మేలు
- ఇప్పుడే ఎవుసం మంచిగైంది.. మళ్లీ ముంచొద్దు
- భూముల కొట్లాటలు మళ్లీ తేవద్దు
- హస్తం నేతల మాటలపై రైతుల మండిపాటు
- ‘కేసీఆర్‌కే మా సపోర్టు’ అంటున్న అన్నదాతలు

మధ్య పేజీలో

‘కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక ఎవుసం ఎడారైంది.. కనీసం ఊళ్లె ఎవలన్న సచ్చిపోతే స్నానాలకు బోరు మోటరు పెడుదామన్నా కరెంటు ఇవ్వని దుస్థితి అప్పటిది.. రాత్రిపూట కరెంటు కోసం పొలాలకాడికిపోయి ఎంతమంది సచ్చిపోయిన్రో లెక్కేలేదు.. మళ్లీ అసోంటి రోజులు రావద్దు..’ అంటూ రైతులు, ప్రజలు తేల్చిచెబుతున్నారు. కాంగ్రెస్ అంటున్న మూడు గంటల కరెంటుతో కనీసం మూడు గుంటల భూమి కూడా పారదని, రైతులకు 24గంటల కరెంటు ఉంటేనే అన్నితీర్ల మేలుకలుగుతుందని స్పష్టం చేస్తున్నారు. ధరణితో ఒక్కొక్కటిగా భూ సమస్యలు పరిష్కారమవుతూ ఇప్పుడే మంచిగుంటున్నమని, మళ్లీ ఏదో తెచ్చి లేని పంచాయితీలు పెట్టొద్దని సూచిస్తున్నారు. ‘కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు’ అని నొక్కిచెబుతున్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 26

వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్‌లో మాట్లాడుతున్న ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

12





## పోడు భూములకు పట్టాలిచ్చింది బీఆర్ఎస్సే

గిరిజనుల సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం.. సీతక్క నియోజకవర్గానికి చేసిందేమిటో చెప్పాలి

ఇచ్చిన మాట కోసం సచ్చేదాక పనిచేస్త : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

బీఆర్ఎస్‌లో చేరిన 150 మంది నాయకులు

## కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కులేదు

- శ్రీధర్‌బాబు ఏనాడూ ప్రజలను పట్టించుకోలేదు
- గ్యారెంటీ, వారెంటీ లేని పార్టీని నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం : మంథని అభ్యర్థి పుట్ట మధూకర్
- పలిమెల, మహదేవపూర్ మండలాల్లో ప్రచారం

12